10

# నేను నా రోజును ఎలా గడపగలను?





హలో ఫ్రెండ్స్, నేను పిహుని. నా వయస్సు 6 సంవత్సరాలు. నేను ఈ రోజు ఉదయం నుండి రాత్రి వరకు ఏమి చేస్తానో, నా దినచర్యను పంచుకుంటాను.

చూడండి, సూర్యుడు ఆకాశంలో ఉదయిస్తున్నాడు. ఇది ఉదయపు వేళ





నేను ఉదయం మంచం మీద నుండి లేచి ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగుతాను.

యోగా లేదా వ్యాయామంతో నా రోజు మొదలవుతుంది.





తరువాత, నేను పళ్ళు తోముకొని స్నానం చేస్తాను.

నేను అల్పాహారం తిని పాఠశాలకు సిద్ధం అవుతాను.





© NCERT not to be republished

నేను పాఠశాలలో నా తోటి విద్యార్థులతో కలిసి చదువుకుంటాను మరియు ఆడుకుంటాను.





సూర్యుడు ఆకాశంలో ప్రకాశిస్తున్నాడు. ఇది మధ్యాహ్నం సమయం. నేను చేతులు కడుక్కొని, నా స్నేహితులతో కలిసి భోజనం చేస్తాను.

పాఠశాల నుంచి ఇంటికి వచ్చి కాసేపు విశ్రాంతి తీసుకుంటాను.







చూడండి, సూర్యుడు అస్తమిస్తున్నాడు. ఇది సాయంత్రం సమయం. నేను నా స్నేహితులతో ఆడుకుంటాను. మరియు తరువాత చదువుకుంటాను.

అక్కడ చూడండి, ఆకాశంలో చంద్రుడు మరియు నక్షత్రాలు కనిపిస్తున్నాయి. ఇది రాత్రి సమయం.





నేను నా కుటుంబంతో కలిసి రాత్రి భోజనం చేస్తాను.

నేను కథల పుస్తకం చదివి రాత్రి నిద్రపోతాను.



© NCERT not to be republished



## మనం మాట్లాడుకుందాం

ఎ. మీ దినచర్య ఏమిటి?

బి. మీరు ఎప్పుడు పళ్ళు తోముకుంటారు?

సి. మీరు ఎప్పుడు స్నానం చేస్తారు?



## మనం చేద్దాం

ఎ. మీరు ఉదయం చేసే కార్యకలాపాలకు టిక్ ✓ చేయండి.

   

బి. పగటిపూట మీరు చేసే లేదా చూసే కార్యకలాపాలు లేదా పనులను టిక్ ✓ చేయండి.

   

సి. మీరు రాత్రిపూట చేసే కార్యకలాపాలకు టిక్ ✓ చేయండి

   

© NCERT not to be republished

చిత్రాన్ని చూడటం ద్వారా సమయాన్ని అంచనా వేయండి. ఆ సమయంలో మీరు ఏమి చేస్తారో మీ స్నేహితులతో చర్చించండి.



## మనం చేద్దాం

సాధారణంగా ఎక్కువ సమయం తీసుకునే పనికి రంగు వేయండి

ఎ.





బి.





© NCERT not to be republished

# ఋతువులు



వేసవి



వసంతం



వర్షాకాలం



శీతాకాలం

పై చిత్రాలను చూడండి. వేసవి, శీతాకాలం, వసంత మరియు వర్షాకాలం మధ్య తేడాలను చర్చించండి.

## ఋతువులతో వస్తువులను సరిపోల్చండి.

వర్షాకాలం

వసంతకాలం




వేసవికాలం

శీతాకాలం

© NCERT not to be republished

## మనం మాట్లాడుకుందాం

ఎ. వేసవి కాలంలో మీరు ఏమి తినడానికి ఇష్టపడతారు?

బి. చలికాలంలో మీరు ఏ దుస్తులు ధరించడానికి ఇష్టపడతారు?

## మనం చేద్దాం

**ఋతువుల పేరును వ్రాసి వాటిని చిత్రాలతో సరిపోల్చండి.**



© NCERT not to be published

## ప్రాజెక్టు పని

వివిధ ఋతువులలో మరియు స్థానిక పండుగలలో చేసే వారికి ఇష్టమైన ఆహార పదార్థాల చిత్రాలను గీయమని లేదా అంటించమని పిల్లలకు చెప్పండి.